GHMC
hmda Growing Global
TS-bPASS

MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 18-10-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్




## కార్మికులకు అండగా "నందారం" నరసింహ గౌడ్

- 450 మంది కార్మికులకు నూతన వస్త్రాలు
- మహిళలకు చీరలు.. పురుషులకు షర్టులు
- కార్మికుల సేవలకు తగిన గుర్తింపు
- సొంత కుటుంబ సభ్యుల్లా ఆత్మీయత
- దసరా వేళ శ్రామికుల ఇళ్లలో ఆనందం




## పని ఇప్పిస్తానంటూ.. లైంగికదాడి

బంజారాహిల్స్, అక్టోబర్ 17: వాచ్‌మెన్ పని ఉందంటూ.. ఓ మహిళను నమ్మించి ఆటోలో తీసుకువెళ్లి లైంగికదాడికి పాల్పడిన ఘటన పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. రాయదుర్గం ప్రాంతంలో నివాసముంటున్న మహిళ ఈనెల 15న రాత్రి స్థానికంగా కల్లు కంపౌండ్‌లో కల్లు సే విస్తున్న సమయంలో ఓ యువకుడు (22) ఆమెతో పరిచయం చేసుకున్నాడు. జూబ్లీహిల్స్‌లో తనకు తెలిసినవారి వద్ద వాచ్‌మెన్ పని ఉందని నమ్మబలికాడు. అతడి మాట లు నమ్మిన మహిళ.. ఆటో ఎక్కి అక్కడినుంచి బయలుదేరారు. జూబ్లీహిల్స్ రోడ్ నం. 51లోని స్టీల్‌బ్రిడ్జి దాటిన తర్వాత నిర్మానుష్య ప్రాంతంలోకి తీసుకువెళ్లి యువకుడు ఆమెపై లైంగికదాడికి పాల్పడి పారిపోయాడు. బాధితురాలు జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుడి కోసం గాలింపు చేపట్టారు.



# కార్మికులకు అండగా "నందారం" నరసింహ గౌడ్

**అమీన్‌పూర్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 17:** దసరా పండుగను పురస్కరించుకుని అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ సుమారు 450 మంది పారిశుద్ధ్య, వాటర్ బోర్డు కార్మికులకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. తన నివాసంలో కుటుంబ సమేతంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళా కార్మికులకు చీరలు, పురుష కార్మికులకు షర్టులు అందజేసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నందారం నరసింహ గౌడ్ మాట్లాడుతూ.. ప్రజారోగ్య పరిరక్షణ, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరాలో కార్మికుల సేవలు వెలకట్టలేనివని పేర్కొన్నారు. ఎండనక, వాననక ప్రజలకు నిరంతరం సేవలందించే కార్మికులు కూడా తమ కుటుంబాలతో సంతోషంగా పండుగ జరుపుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. కార్మికులను సొంత కుటుంబ సభ్యులుగా భావించి వస్త్రాలు అందజేయడం ఆనందంగా ఉందన్నారు. కార్మికులు తమ సేవలను గుర్తించి పండుగ వేళ ఆత్మీయంగా గౌరవించిన నందారం నరసింహ గౌడ్ కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన కుటుంబం మరిన్ని ఉన్నత స్థాయిలకు చేరుకుని ప్రజాసేవలో ముందుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎన్‌జీ యువసేన సభ్యులు ఇంద్రేశం ప్రకాష్ ముదిరాజ్, ఇంద్రేశం జ్ఞానేశ్వర్ ముదిరాజ్, నందారం శ్రీనివాస్ గౌడ్, దాసు యాదవ్, శేఖర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, మల్లేష్, భాస్కర్ రెడ్డి, స్థానిక ప్రముఖులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.



# మాదాయపల్లికి గర్వకారణం డాక్టర్ ఆయిల్ శశాంక్

**ఎండీ జనరల్ మెడిసిన్ పూర్తి చేసిన యువ వైద్యుడికి ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో ఘన సన్మానం**



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (తలకొండపల్లి)** గ్రామీణ ప్రాంతంలో జన్మించి, ఎన్నో కష్టనష్టాలను అధిగమించి ఎంబీబీఎస్‌తో పాటు ఎండీ జనరల్ మెడిసిన్ పూర్తి చేసిన తలకొండపల్లి మండలంమాదాయపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ ఆయిల్ శశాంక్‌కు ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు. గ్రామం నుంచి ఎండీ జనరల్ మెడిసిన్ పూర్తి చేసిన తొలి వ్యక్తిగా గుర్తింపు పొందిన శశాంక్ తన ప్రతిభతో గ్రామానికి గర్వకారణంగా నిలిచారు. డాక్టర్ ఆయిల్ శశాంక్ తల్లిదండ్రులు సువర్ణ, సత్తయ్య గౌడ్ ఎన్నో కష్టాలు ఎదుర్కొంటూ కుమారుడిని ఉన్నత వైద్య విద్య చదివించారు. గ్రామంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరితో కలివిడిగా ఉండే వారు తమ కుమారుడి భవిష్యత్తు కోసం చేసిన కృషి నేడు ఫలించింది. శశాంక్ సాధించిన విజయంతో కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు తుడుం కిరణ్ మాదిగ ఆధ్వర్యంలో డాక్టర్ ఆయిల్ శశాంక్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. వైద్య విద్యలో ఉన్నత అర్హత సాధించి గ్రామానికి పేరు తీసుకువచ్చిన ఆయన భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుధాకర్ ముదిరాజ్, ఉపసర్పంచ్ సిల్కం ఆంజనేయులు ముదిరాజ్, వార్డు సభ్యులు సత్యం గౌడ్, ముదిగొండ పెంటయ్య, భాస్కర్, ముదిగొండ ఎల్లయ్య, సందీప్, ప్రశాంత్, రాజు పీజే, బాలకృష్ణ, ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# చిత్రపురి కాలనీలో ఆరు అంతస్తుల అక్రమ నిర్మాణం..!?

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ స్టేట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో:** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జవీజ) కార్యాలయానికి అతి సమీపంలోని చిత్రపురి కాలనీలో ఓ భవన నిర్మాణం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. స్టిల్ట్ ం 2 అంతస్తులకు మాత్రమే అనుమతి ఉండగా, ఆరు అంతస్తుల నిర్మాణం ఎలా సాగుతోంది..? నిబంధనలను పర్యవేక్షించాల్సిన అధికారులు ఏం చేస్తున్నారు..? ఈ నిర్మాణం వెనుక భారీ మొత్తంలో డబ్బులు చేతులు మారాయంటూ కాలనీవాసులు చేస్తున్న ఆరోపణల్లో వాస్తవమెంత..? సంబంధిత అధికారులు స్పందిస్తారా..? చర్యలు తీసుకుంటారా..? పూర్తి వివరాలతో రేపటి కథనంలో...నిఘా వ్యవస్థ నిద్రిస్తే... క్రైమ్ మిర్రర్ కాపుకాస్తుంది..!

# వాసవి మాత ధనలక్ష్మి అవతారంలో దర్శనం

**వనపర్తి అక్టోబర్ 17: క్రైమ్ మిర్రర్ :** వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలోని శ్రీశ్రీశ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజైన శనివారం అమ్మవారు ధనలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారిని ధనలక్ష్మి రూపంలో ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. పట్టణానికి చెందిన ఆర్యవైశ్యులు, భక్తులు ఆలయానికి తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ధనలక్ష్మి రూపంలో కొలువుదీరిన అమ్మవారిని దర్శించుకుని భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోయారు.



# వాసవీ ఆలయంలో వైభవంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు

**సరస్వతి దేవి అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారు**

**ప్రత్యేక పూజల్లో పాల్గొన్న తల్లోజు ఆచారి, జైపాల్ యాదవ్**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** కల్వకుర్తి పట్టణంలోని శ్రీశ్రీశ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజైన శనివారం అమ్మవారిని సరస్వతి దేవి రూపంలో సర్వాంగసుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు పట్టణానికి చెందిన ఆర్యవైశ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జాతీయ మాజీ బీసీ కమిషన్ సభ్యుడు తల్లోజు ఆచారి, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆలయానికి చేరుకున్న వారికి ఆలయ కమిటీ సభ్యులు ఘనస్వాగతం పలికారు. అనంతరం వారు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయ చైర్మన్ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కల్మిచర్ల గోపాల్ కల్వకుర్తి జర్నలిస్టులను శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. సమాజానికి సేవ చేయడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని, అమ్మవారి ఉత్సవాలను ప్రజలకు చేరవేస్తున్న జర్నలిస్టుల సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఉత్సవాలకు విచ్చేసిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి పట్టణ ఆర్యవైశ్య సంఘం సభ్యులు, ఆలయ కమిటీ ప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## దసరా సందర్భంగా ముమ్మరంగా పారిశుధ్య పనులు : సర్పంచ్ రమాదేవి

**మునుగోడు క్రైమ్ మిర్రర్)అక్టోబర్ 17 :**దసరా పండుగను పురస్కరించుకుని మునుగోడు మండల కేంద్రంలో పారిశుధ్య పనులను ముమ్మరంగా నిర్వహిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. పండుగ రోజుల్లో భక్తులు, ప్రజలు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఈ పారిశుధ్య డ్రైవ్ చేపట్టినట్లు వెల్లడించారు.దముఖ్యంగా గ్రామంలోని ప్రధానమైన నాలుగు రహదారులలో చేరిన మురుగు, చెత్తాచెదారాన్ని తొలగించి, రోడ్లను ఊడ్చి శుభ్రం చేయిస్తున్నారు.వీధుల్లో మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ మాట్లాడుతూ "దసరా పండుగ వేళ మునుగోడు ప్రజలతో పాటు బయటి ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు పరిశుభ్రమైన వాతావరణం అందించడమే మా లక్ష్యం అన్నారు. గ్రామస్తులు కూడా తమ ఇళ్ల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి" అని కోరారు.ప్రత్యేకంగా 30 మంది సిబ్బందితో పారిశుద్ధ్య పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ పారిశుధ్య కార్యక్రమాల్లో గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది, పనులను పర్యవేక్షించారు.

## సీతారామ టన్నెల్ పనులపై ఖమ్మం ఎంపీ క్షేత్రస్థాయి పరిశీలన

**బురదలో నడుస్తూ పురోగతిని పరిశీలించిన రఘురాం రెడ్డి**

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** సీతారామ ప్రాజెక్టు పనుల పురోగతిని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సత్తుపల్లి మండలం యతాలకుంట గ్రామం వద్ద ప్రాజెక్టు టన్నెల్ ప్రాంతానికి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణతో కలిసి వెళ్లారు. బురదలో నడుస్తూ టన్నెల్ ప్రాంతానికి చేరుకున్న ఎంపీ.. అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించి, పురోగతిపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టు పనుల ప్రస్తుత పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించడంతోపాటు, పనులకు సంబంధించిన వివరాలను అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ , జిల్లా అటవీశాఖ అధికారి, కల్లూరు సబ్ కలెక్టర్, సర్పంచులు, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.



# ఇవిల్వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంబరాన్నంటిన రాచకొండ బతుకమ్మ వేడుకలు

- ఫ్లోరోసిస్ నిర్మూలనకు ముందుండి పోరాడుతా
- శివన్నగూడెం రిజర్వాయర్ పనులు పూర్తి చేయాలి
- ఆటపాటలతో సందడి చేసిన మహిళలు
- ఫౌండేషన్ చైర్మన్ ఇరిగదిండ్ల భాస్కర్
- ఐతగోని నర్సింహ పర్యవేక్షణలో అంగరంగ వైభవంగా సంబరాలు

**మర్రిగూడ క్రైమ్ మిర్రర్):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని, ఇవిల్వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాచకొండ బతుకమ్మ వేడుకలను, శుక్రవారం మర్రిగూడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలు, సంప్రదాయ దుస్తుల్లో తరలివచ్చిన మహిళలు, బతుకమ్మ పాటలు, ఆటపాటలతో కార్యక్రమ ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ప్రకృతితో మమేకమైన జీవన విధానానికి ప్రతీకగా నిలిచే, బతుకమ్మ పండుగను సంప్రదాయబద్ధంగా నిర్వహించడంతో మర్రిగూడ ప్రాంతంలో సందడి నెలకొంది.

**ఫ్లోరోసిస్ పోరాటానికి నేను సిద్ధం.. మీరు సిద్ధమా.. ఇరిగదిండ్ల భాస్కర్**

ఇవిల్వి ఫౌండేషన్ చైర్మన్ ఇరిగదిండ్ల భాస్కర్ ఈ వేడుకల్లో పాల్గొని, మహిళలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతూ, భావితరాలకు అందించడంతో పాటు మహిళల్లో ఐక్యతాభావాన్ని పెంపొందించేందుకు, ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. రాచకొండ ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారానికి, ముఖ్యంగా మునుగోడు ప్రాంతాన్ని ఎన్నో ఏళ్లుగా వేధిస్తున్న, ఫ్లోరోసిస్ సమస్య నిర్మూలనకు తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఫ్లోరోసిస్ భూతాన్ని తరిమికొట్టేందుకు ముందుండి పోరాటం చేస్తానని, ఈ ఉద్యమంలో ప్రజలు కూడా భాగస్వాములై తనతో కలిసి అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. శివన్నగూడెం రిజర్వాయర్ పనులను త్వరితగతిన పూర్తి చేసి, ప్రజలకు తాగునీరు సాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. నీటి సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రాంత ప్రజలకు, శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. బతుకమ్మ వేడుకల వేదికగా ప్రజా సమస్యలను ప్రస్తావిస్తూ, సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణతో పాటు ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు కృషి చేయాలనే ఆకాంక్షను భాస్కర్ వ్యక్తం చేశారు. అనంతరం వేడుకల్లో పాల్గొని ప్రతిభ కనబరిచిన మహిళలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు.



**ఐతగోని నర్సింహ పర్యవేక్షణలో, సమన్వయంతో వేడుకలు**

ఇవిల్వి ఫౌండేషన్ మండల కన్వీనర్ ఐతగోని నర్సింహ పర్యవేక్షణలో, బతుకమ్మ వేడుకలు పెద్ద ఎత్తున నిర్వహించబడ్డాయి. బతుకమ్మ కార్యక్రమ ఏర్పాట్లలో చురుకుగా వ్యవహరిస్తూ మహిళలు, ఫౌండేషన్ సభ్యులు, స్థానిక ప్రజలను సమన్వయం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ఫౌండేషన్ చైర్మన్ ఇరిగదిండ్ల భాస్కర్ వెంట ఉంటూ, మండల స్థాయిలో ఫౌండేషన్ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడంలో నర్సింహ కృషి చేస్తున్నారు. బతుకమ్మ వేడుకల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా ఏర్పాట్లు చేయడంతో పాటు, కార్యక్రమం సంప్రదాయబద్ధంగా, ఉత్సాహభరితంగా సాగేందుకు పర్యవేక్షించారు. మహిళలు బతుకమ్మల చుట్టూ చేరి సంప్రదాయ పాటలు పాడుతూ, ఆటపాటలతో సందడి చేశారు. పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా మహిళల్లో పండుగ ఉత్సాహం వెల్లివిరియగా, స్థానికంగా పండుగ వాతావరణం నెలకొంది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ సామూహికంగా పండుగలను నిర్వహించడం ద్వారా సామాజిక ఐక్యత మరింత బలపడుతుందని కార్యక్రమంలో పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కమ్మదించ వెంకటేష్, కళ్లెట్ల లింగయ్య, ఇవిల్వి ఫౌండేషన్ సభ్యులు, మహిళలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటును నమోదు చేసుకోవాలి

**మీ ఓటు మీ హక్కు...ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి**

**చండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేకల సాగర్ రెడ్డి**

**చండూరు,క్రైమ్ మిర్రర్:** వరంగల్, ఖమ్మం, నల్గొండ, మహబూబ్ నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియ ప్రారంభం ప్రారంభమైందని చండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేకల సాగర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్, ఖమ్మం, నల్గొండ, మహబూబ్ నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల పరిధిలో నివసిస్తున్న అర్హత కలిగిన పట్టభద్రులందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి వెంటనే పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు

**ముఖ్యమైన అర్హతలు & మార్గదర్శకాలు:**

దరఖాస్తుదారులు 2023 నవంబర్ 1 నాటికి కనీసం 3 సంవత్సరాల ముందే డిగ్రీ పూర్తి చేసి ఉండాలి. దరఖాస్తులను అధికారిక వెబ్ సైట్ ఎవశీవశ్రీఱశ్రీఱఅస్త్రుఱఱ.అఱఎ.అఱ ద్వారా ఆన్ లైన్ లో సమర్పించవచ్చు. నేరుగా దరఖాస్తు చేసుకునే వారు నింపిన ఫారం-18 ను తమ సంబంధిత డీఈవో / ఈఆర్వో / ఏఈఆర్ ఓ కార్యాలయాలలో నేరుగా సమర్పించవచ్చు. నమోదు ప్రక్రియను పూర్తి చేయడానికి చివరి తేదీ 06 నవంబర్, 2026 వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుంది.



**లిసాగర్ రెడ్డి గారి పిలుపు:**

రాజకీయ భాగస్వామ్యం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ మేకల సాగర్ రెడ్డి గారు, "మీ ఓటు మీ హక్కు, మీ పేరు నమోదు చేసుకోవడం మీ బాధ్యత" అని పేర్కొన్నారు. అర్హత గల పట్టభద్రులందరూ గడువు ముగియక ముందే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, ప్రజాస్వామ్య ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని కోరారు. ప్రతి గ్రామంలోని కాంగ్రెస్ శ్రేణులు, గ్రామ శాఖ అధ్యక్షులు, సర్పంచులు బాధ్యత తీసుకొని అర్హులైన పట్టభద్రులందరి ఓటు నమోదు అయ్యేలా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# అనాథాశ్రమంలో చిన్నారులకు దుస్తుల పంపిణీ చేసిన తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక

**సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి: సర్దార్ గోపి రజక**

**తెలుగు రాష్ట్రాల ప్రజలకు ముందస్తు దసరా శుభాకాంక్షలు**



క్రైమ్ మిర్రర్,రామంతపూర్:- హైదరాబాద్‌లోని రామంతపూర్ డాన్ బాస్కో అనాథ పిల్లల ఆశ్రమాన్ని శనివారం తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ గోపి రజక సందర్శించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని చిన్నారుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆశ్రమ ఫాదర్‌తో మాట్లాడి పిల్లలకు అందుతున్న సదుపాయాలు, వారి విద్యాభ్యాసం తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆశ్రమంలోని చిన్నారులకు ప్రతిసంవత్సరంలాగే ఈ దసరా పండుగకు కూడా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గోపి రజక మాట్లాడుతూ.. డాన్ బాస్కో ఆశ్రమంలో ఉంటూ చిన్నారులు విద్యతో పాటు వివిధ చేతివృత్తుల్లో నైపుణ్యాన్ని పెంపొందించుకుంటూ ఉన్నత స్థాయికి ఎదుగుతుండటం సంతోషకరమని అన్నారు. సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, సమాజం నుంచి పొందిన దానికి తిరిగి సమాజానికి ఎంతో కొంత సేవ చేయాలని "పే బ్యాక్ టు సొసైటీ" అని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఇచ్చిన సందేశాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షుడు సర్దార్ గోపి రజక పిలుపునిచ్చారు. తెలుగు రాష్ట్రాల రజక కులస్తులతో పాటు ప్రజలందరికీ ముందస్తుగా విజయదశమి (దసరా) పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం.. సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ.. నూతన పంచాయతీ భవనం ప్రారంభోత్సవం!



క్రైమ్ మిర్రర్,గుండాల:- గుండాల మండలంలో అభివృద్ధి, రైతు సంక్షేమానికి సంబంధించిన కార్యక్రమాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. మండల కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడంతో పాటు, వెల్మజాల గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. బురుజుబావి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనానికి సంబంధించిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. గుండాల మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, పీఏసీఎస్ చైర్మన్ అండెం సంజీవరెడ్డి ప్రారంభించారు. కొనుగోలు కేంద్రం అందుబాటులోకి రావడంతో రైతులు తమ ధాన్యాన్ని విక్రయించేందుకు సౌకర్యం కలగనుంది. అనంతరం వెల్మజాల గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. తెలంగాణ చరిత్రలో విశిష్ట స్థానం సంపాదించిన సర్వాయి పాపన్న పోరాట స్ఫూర్తిని స్మరించుకునేలా ఈ కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా బురుజుబావి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనానికి సంబంధించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. గ్రామస్థాయి పరిపాలనకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో పంచాయతీ భవనం కీలకంగా నిలవనుంది. ఒకే మండలంలో రైతు సంక్షేమం, మహనీయుడి విగ్రహావిష్కరణ, గ్రామీణ మౌలిక వసతులకు సంబంధించిన కార్యక్రమాలు నిర్వహించడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ విమల వెంకటేశ్వర్లు, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి పొడిచేటి వెంకన్న గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు ఇమ్మడి దశరథ గుప్తా, సూదగాని రామచంద్రయ్య గౌడ్, సర్పంచులు వల్లాల రమేష్, తాండ్ర నారాయణ, గౌడ సంఘాల నాయకులు జైహింద్ గౌడ్, సుదగాని ఫౌండేషన్ చైర్మన్ సూదగాని హరి శంకర్ గౌడ్, వివిధ గ్రామాల నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శిల్పారామంలో బతుకమ్మ సంబరాలు...

**ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు....**

క్రైమ్ మిర్రర్ మాదాపూర్: శిల్పారామంలో బతుకమ్మ పండుగను పురస్కరించుకుని శిల్పారామం మహిళా సిబ్బంది బతుకమ్మలను పేర్చి, సాయంత్రం సందర్శకులతో కలిసి బతుకమ్మ ఆట ఆడుకున్నారు. ఈ సందర్భంగా విశాఖపట్నం నుండి విచ్చేసిన శ్రీమతి దీపికా బృందం కర్ణాటక గాత్ర కచేరీ అలరించింది. గణపతి తాళం, అఖిల లోక పావని, శ్రీ లలిత, నవదుర్గ, తీరు తీరు జవరాల తదితర కీర్తనలను ఆలపించారు. వర్ష డాన్స్ అకాడమీ నాట్య గురువులు శ్రీమతి స్మిత మాధవ్, శ్రీమతి భార్గవి శిష్య బృందం భరతనాట్య ప్రదర్శనలో మాంటెక్, జతిస్వరం, శారదే, క్షీరాబ్ధి కన్యకకు, అష్టలక్ష్మి అంశాలను ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలో శ్రీమతి అమృత, కుమారి ఇషా, యశస్విని, గీత హన్సిక, గీన కమలిక, సహన, రిషికలు పాల్గొని మెప్పించారు. అలాగే ట్రైబల్ మేళాలో ఆదివాసీలు తయారు చేసిన ఉత్పత్తులు సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.






# మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

మునుగోడు క్రైమ్ మిర్రర్ : మునుగోడు గ్రామానికి చెందిన కొమ్ము పద్మ భర్త యాదయ్య అనారోగ్య కారణంగా తీవ్ర ఇబ్బందితో హైదరాబాద్ నిమ్స్ లో చికిత్స పొందుతున్నారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాలతో 2 లక్షల 50 వేల రూపాయలు ఎల్ ఓసీని మంజూరు చేయించారు..ఆస్పత్రిలో కొమ్ము పద్మ ను పరామర్శించి, ఎల్ ఓసీని కుటుంబసభ్యులకు కాంగ్రెస్ నాయకులు పాల్వాయి జితేందర్ రెడ్డి, ఎండీ అన్వర్ లు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు.

## సోలిపురంలో పారిశుద్ధ్యంపై సర్పంచ్ ప్రత్యేక డ్రైవ్



మునుగోడు క్రైమ్ మిర్రర్ : గ్రామ అభివృద్ధే ప్రత్యేక లక్ష్యం అని సోలిపురం సర్పంచ్ నకిరేకంటి మురళీకృష్ణ అన్నారు..సర్పంచ్ ప్రత్యేక శ్రద్ధతో శనివారం గ్రామ పంచాయతీ సిబ్బందితో మురుగు కాలువల వెంట బ్లీచింగ్ చల్లించి దోమల నిర్వహణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.గ్రామాన్ని పారిశుధ్యం లో ఆదర్శంగా చేస్తామన్నారు.గ్రామ పంచాయతీ సెక్రటరీ నవిత ,గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## దేవి నవరాత్రి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న అనిల్ కుమార్ యాదవ్

క్రైమ్ మిర్రర్ శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో దేవి నవరాత్రుల సందర్భంగా శ్రీ దేవి నవరాత్రి ఉత్సవ మండపంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మారబోయిన అనిల్ కుమార్ యాదవ్ పాల్గొని అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది. అనంతరం భక్తుల కోసం ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా జగన్మాత దేవి అమ్మవారి కృపాకటాక్షాలు శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో విలసిల్లాలని ఆ భగవంతుడిని మనసారా ప్రార్థిస్తున్నాను.





# కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న

## నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మున్సిపాలిటీ లో నీ కనకదుర్గమ్మ ఆలయంలో శ్రీ మహాలక్ష్మి అవతారంలో ఉన్న అమ్మవారు ను దర్శించు కొని ప్రత్యేక పూజలు చేసిన నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య , ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ జడల ఆది మల్లయ్య, సింగల్ విండో వైస్ చైర్మన్ మెండే సైదులు, 2వ వార్డు కౌన్సిలర్ ఎస్.కె షబానా అజీముద్దీన్, 10 వ వార్డు కౌన్సిలర్ నిమ్మనగోటి శ్రీనివాస్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బొబ్బల శివశంకర్ రెడ్డి, జమాండ్ల శ్రీనివాస్ రెడ్డి, ఆగు అశోక్, నేనవత్ కృష్ణ, మారగోని రమేష్,ఆవుల ఆనంద్, బోలుగురి సైదులు, సాయిరెడ్డి ప్రతాప రెడ్డి,పోకల రాములు, కునూరు శంకర్, రుద్రారపు కృష్ణయ్య, మాసం పెల్లి వెంకన్న, రవీందర్ రావు,రిష్వంత్, చందు, చేపూరి శ్రీనివాస్ , నల్ల శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాయకల్ప అవార్డు సాధించిన కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రి

## 88 శాతం స్కోర్‌తో రాష్ట్రస్థాయి గుర్తింపు..

## నిధుల కొరత, సిబ్బంది లేమితో సతమతం

## కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శివరాం



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి :** కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి 88 శాతం స్కోర్‌తో రాష్ట్రస్థాయి కాయకల్ప అవార్డు లభించింది. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ శివరాం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. అవార్డు సాధనకు సహకరించిన ఎమ్మెల్యే, ఆసుపత్రి చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, ఆసుపత్రి అభివృద్ధి సంఘం సభ్యులు, వైద్యులు, నర్సింగ్, పారామెడికల్, పారిశుద్ధ్య సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 50 పడకల సామర్థ్యం ఉన్న ఈ ఆసుపత్రిలో ప్రతిరోజూ 450 నుంచి 600 మంది ఔట్ పేషెంట్లు, 40 నుంచి 50 మంది ఇన్ పేషెంట్లు వైద్య సేవలు పొందుతున్నారు. రోజుకు 400కు పైగా రక్త పరీక్షలు, నెలకు వందకు పైగా ప్రసవాలు, సుమారు 30 సాధారణ శస్త్రచికిత్సలు జరుగుతున్నాయి. 58 మంది డయాలసిస్ రోగులకు సేవలతోపాటు రక్త నిల్వ కేంద్రం కూడా అందుబాటులో ఉందని తెలిపారు. ల్యాబ్ రసాయనాలు, శస్త్రచికిత్స పరికరాలు, ఇన్ పేషెంట్లకు అవసరమైన బెడ్‌షీట్లు తదితర సామగ్రి కొరత ఉందని, ఆసుపత్రి అభివృద్ధి సంఘం, ఆరోగ్యశ్రీ నిధులు అందకపోవడంతో అప్పులపై ఆధారపడి బయట నుంచి సామగ్రి కొనుగోలు చేయాల్సి వస్తోందని వెల్లడించారు. ఈ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, వైద్యారోగ్య శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అదేవిధంగా ఆసుపత్రిలో నాలుగు వైద్యుల పోస్టులు, ఎనిమిది నర్సింగ్ సిబ్బంది పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. ఖాళీలను భర్తీ చేయడంతోపాటు అవసరమైన నిధులు, వైద్య పరికరాలు, సామగ్రి అందించి రోగులకు మెరుగైన సేవలు కల్పించాలని డాక్టర్ శివరాం కోరారు.

# ప్రజల ప్రాణాలను బలితీసుకునే బండరావిరాల డంపింగ్ యార్డ్ జీవో నెం. 20ని తక్షణమే రద్దు చేయాలి

- పచ్చని పల్లెల్లో మృత్యుఘోష మిగిల్చే ఈకో టౌన్ ప్రాజెక్టును ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి
- పిల్లాయిపల్లిలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ డిమాండ్

**క్రైమ్ మిర్రర్,యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:-** ప్రజల ప్రాణాలను బలి తీసుకుంటూ, పచ్చని పల్లెల్లో మృత్యుఘోష మిగిలించేందుకు బండరావిరాల గ్రామంలో ప్రతిపాదించిన అపవిత్ర “ఈకో టౌన్ ప్రాజెక్టు” (చెత్త డంపింగ్ యార్డ్) ప్రతిపాదనను, దానికి సంబంధించిన వివాదాస్పద జీవో నెం. 20ని ప్రభుత్వం తక్షణమే, బేషరతుగా ఉపసంహరించుకోవాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ డిమాండ్ చేశారు. శనివారం పోచంపల్లి మండల పరిధిలోని పిల్లాయిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు గూడూరు బుచ్చిరెడ్డి అధ్యక్షతన చెత్త డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను విరమించుకోవాలని “ రౌండ్ టేబుల్ సమావేశం “ నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నర్సింహ్మ మాట్లాడుతూ ఈ ప్రాజెక్ట్ వల్ల స్థానిక ప్రజల ఆరోగ్యం, పర్యావరణం, వ్యవసాయం, జీవనాధారాలు పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. జవహర్‌నగర్, దమ్మాయిగూడలో ఉన్న చెత్త డంపింగ్ యార్డ్ వల్ల అనేక అనుభవాలు మన కళ్లముందే ఉన్నాయని, అక్కడ వేల టన్నుల చెత్త వల్ల వెలువడిన విషపూరిత మురికి నీరు (లీచేట్) భూమిలోకి ఇంకిపోయి కిలోమీటర్ల మేర బోరు బావులు, చెరువులు కలుషితమయ్యాయని భూగర్భ జలాలు విషతుల్యముగా మారాయి అని గుర్తుచేశారు. బండరావిరాలలోనూ ఇదే జరిగితే సహజ వనరులు శాశ్వతంగా నాశనమవుతాయన్నారు. చెత్త కుప్పల నుండి వెలువడే మిథేన్, ఇతర రసాయన వాయువుల వల్ల గాలి దుర్గంధభరితంగా మారి ప్రజలు ఆస్తమా, ఊపిరితిత్తులు, చర్మ వ్యాధుల బారిన పడతారని హెచ్చరించారు. ఈగలు, దోమలు విపరీతంగా పెరిగి డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి అంటువ్యాధులు ప్రబలుతాయని, కీసర, జవహర్‌నగర్ తరహాలో విష పొగల వల్ల ప్రజలు అస్వస్థతకు గురవుతారని తెలిపారు. ఈ ప్రాంత ప్రధాన జీవనాధారమైన వ్యవసాయం, పశుపోషణ పూర్తిగా దెబ్బతింటాయని, రసాయన వ్యర్థాల వల్ల భూములు నిస్సారమై పంట దిగుబడులు పడిపోతాయని అన్నారు. కలుషిత నీరు, గడ్డి తిని పశువులు మరణిస్తే రైతు కుటుంబాల ఆర్థిక పరిస్థితి కుంగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డ్ వార్తలతోనే ఇక్కడి భూముల విలువలు పడిపోతాయని, రైతులు తమ అవసరాలకు అమ్ముకోవాలన్నా, బ్యాంకు రుణాలు పొందాలన్నా ఇబ్బందులు తప్పవని, దీనివల్ల రైతాంగానికి కోలుకోలేని ఆర్థిక నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. కాలుష్యం వల్ల పిల్లలు, వృద్ధులు తరచూ జబ్బుల బారిన పడి సంపాదనంతా ఆసుపత్రులకే ఖర్చు చేయాల్సి వస్తుందన్నారు. దుర్వాసన వల్ల స్థానిక పాఠశాలల్లో పిల్లలు చదువుకోలేని వాతావరణం ఏర్పడి, రాబోయే తరాల విద్యాభ్యాసానికి



పెద్ద ఆటంకంగా మారుతుందని హెచ్చరించారు. ఇలాంటి ప్రజల ప్రాణాలు తీసే చెత్త డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని నర్సింహ డిమాండ్ చేసినారు. సిపిఎం మాజీ డివిజన్ కార్యదర్శి, పిల్లాయిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ గూడూరు అంజిరెడ్డి మాట్లమాట్లాడుతూ బండరావిరాల, చుట్టుపక్కల గ్రామాల్లో డంపింగ్ యార్డ్ ఏర్పాటుకై జారీ చేసిన వివాదాస్పద జీవో నెంబర్ 20 ని ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. జనావాసాలు, పచ్చని వ్యవసాయ భూములు, చెరువులకు దూరంగా ఉన్న నిర్జన ప్రదేశాలలో మాత్రమే శాస్త్రీయ పద్ధతిలో, ఆధునిక సాంకేతికతతో వ్యర్థాల నిర్వహణ చేపట్టాలని సూచించారు. ఈ ప్రాంత సహజ వనరులు, భూగర్భ జలాలు కలుషితం కాకుండా ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగం కల్పించిన జీవించే హక్కు ప్రకారం ప్రాణాలను, భూములను బలితీసుకునే ఏ ప్రాజెక్టునూ అంగీకరించబోమని వారు స్పష్టం చేశారు. జీవో నెం. 20ని రద్దు చేసే వరకు పార్టీలకతీతంగా ప్రజలు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం తన మొండివైఖరిని వీడకుంటే రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని అంజిరెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, గ్రామ సర్పంచ్ పెరమల్ల మహాలక్ష్మి దానయ్య , సింగిల్ విండో చైర్మన్ కళ్ళం రాఘవరెడ్డి తోపాటు మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు అందేల హరీష్, పత్తి బిక్షపతి, రంగ విశ్వనాథం, యం. సత్తయ్య, కే. శంకర్, ప్రతాప్ రెడ్డి, లింగాల నరసింహ, ప్రబాకర్, నరసింహా రెడ్డి, టి. బాబు ఏ. అంజయ్య, కిష్టయ్య జి. నాగభూషణం, మల్లయ్య యన్. లింగస్వామి, బి బిక్షపతి, యాదయ్య, మల్లారెడ్డి, కే. ఆంజనేయులు, భిక్షపతి, డి. వెంకటేశం , బి. బాలరాజు, కే. బాల్ నర్సింహ, ఏ. యాదయ్య కే.అశోక్, ఏ. నర్సింహ, మాల్యాద్రి రెడ్డి, గంగారెడ్డి ఏ. హరి తదితరులు పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేట్ ఓటరు నమోదుపై

## చిరుమర్తి లింగయ్య ప్రచారం



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో నల్లగొండ జిల్లా చిట్యాలలో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రచారం నిర్వహించారు. పలువురు పట్టభద్రులను కలిసి ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించడంతో పాటు అర్హులైన పట్టభద్రులతో ఓటరు నమోదు చేయించారు. ఈ సందర్భంగా చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని విమర్శించారు. నిరుద్యోగులకు భృతి కల్పిస్తామని, ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చి, వాటి అమలులో నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో నిరుద్యోగులు, పట్టభద్రులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం ఖాళీ పోస్టులను భర్తీ చేసేందుకు స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. అర్హులైన పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఓటరు జాబితాలో పేరు నమోదైందో లేదో పరిశీలించుకోవాలని, నమోదు కానివారు నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్ రెడ్డికి పట్టభద్రులు ఓటు వేసి గెలిపించాలని చిరుమర్తి లింగయ్య కోరారు.

## ప్రజా సేవలో లయన్స్ క్లబ్‌కు గుర్తింపు

**నేరేడుచర్ల లయన్స్ క్లబ్‌కు జిల్లా స్థాయి అవార్డులు**

**లయన్స్ క్లబ్ నేరేడుచర్ల సేవలకు దక్కిన అరుదైన గౌరవం**




**క్రైమ్ మిర్రర్,నేరేడుచర్ల :** సామాజిక సేవా కార్యక్రమాల్లో అందించిన సేవలకు గుర్తింపుగా నేరేడుచర్ల మండల లయన్స్ క్లబ్ సభ్యులకు ఉత్తమ క్లబ్ అవార్డు విభాగంలో అవార్డులు అందుకున్నారు.నల్లగొండలో శనివారం నిర్వహించిన 320ఈ 2025-26 జిల్లాస్థాయి అవార్డుల కార్యక్రమంలో లయన్స్ క్లబ్ నేరేడుచర్లకు విశేష గుర్తింపు లభించింది. అధ్యక్షులు కీతా కనకయ్య, డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ విభాగంలో లయన్ బట్టు మధు, ఉత్తమ సెక్రటరీ విభాగంలో లయన్ షేక్ యూసుఫ్, ఉత్తమ ట్రెజరీ విభాగంలో లయన్ సరికొప్పుల నాగేశ్వరరావు లు గవర్నర్ లయన్ మదన్మోహన్ రేపాల చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జేఎంటీ కోఆర్డినేటర్ లాయర్ విశ్వనాథం పాల్గొన్నారు. ఈ అవార్డులు క్లబ్ సభ్యుల సేవా స్ఫూర్తికి, సమాజాభివృద్ధి కోసం చేస్తున్న కృషికి నిదర్శనంగా నిలిచాయనీ ఈ సందర్భంగా అన్నారు.

## మునుగోడులో అర్హులకు అందని ఇందిరమ్మ ఇళ్లు : బీజేపీ నాయకులు విరమల్ల సురేష్ గౌడ్



**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మునుగోడు మండలంలో ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు ప్రక్రియలో తీవ్ర లోపాలు ఉన్నాయని బీజేపీ నాయకులు విరమల్ల సురేష్ గౌడ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.మండల వ్యాప్తంగా నిజమైన, అసలైన లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు కాకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్ల మంజూరులో అర్హులకు అన్యాయం జరుగుతోందని, తక్షణమే అధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో సమగ్ర సర్వే నిర్వహించి నిజమైన అర్హులను గుర్తించాలని డిమాండ్ చేశారు. ఎలాంటి రాజకీయ పక్షపాతం లేకుండా, అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## దసరా రద్దీకి కళ్లెం.. చిట్యాలలో యూటర్న్ మూసివేత

**జాతీయ రహదారిపై ట్రాఫిక్ నియంత్రణకు పోలీసుల చర్యలు**

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మున్సిపాలిటీ లో దసరా పండుగ సందర్భంగా జాతీయ రహదారి 65పై పెరిగే వాహనాల రద్దీని దృష్టిలో ఉంచుకొని చిట్యాల పట్టణంలోని ఎస్‌బీఐ వద్ద ఉన్న యూటర్న్‌ను పోలీసులు మూసివేశారు. నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టారు. డి.ఎస్.పి శివరాం రెడ్డి, నార్కట్‌పల్లి సీఐ సురేష్, చిట్యాల ఎస్సై వెంకట్ రెడ్డి, పోలీసు సిబ్బందికి ట్రాఫిక్ నియంత్రణపై తగిన సూచనలు చేశారు. అనంతరం అధికారులు క్షేత్రస్థాయిలో ట్రాఫిక్ పరిస్థితిని పరిశీలిస్తూ వాహనాల రాకపోకలను పర్యవేక్షించారు.



# కర్నాటి స్ఫూర్తితో వామపక్ష ఐక్య ఉద్యమాలను నిర్మించాలి

- కమ్యూనిస్టు ఎజెండా లేకుంటే దేశానికి భవిష్యత్తు లేదు మోడీ పాలనకు మూడింది
- తెలంగాణలో కాంగ్రెస్ డైవర్షన్ పాలిటిక్స్
- సిపిఐ(ఎం) కేంద్ర కమిటీ నాయకులు తమ్మినేని వీరభద్రం



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఖమ్మం తొలి మాజీ శాసనసభ్యులు సిపిఐ సీనియర్ నేత కర్నాటి కృష్ణయ్య స్ఫూర్తితో వామపక్ష ఐక్య ఉద్యమాలను నిర్మించాలని సిపిఐ(ఎం) కేంద్ర కమిటీ నాయకులు తమ్మినేని వీరభద్రం అన్నారు. శుక్రవారం నేలకొండపల్లి మండల కేంద్రంలో స్థానిక సిపిఐ కార్యాలయంలో కర్నాటి కృష్ణయ్య 28వ వర్ధంతి వేడుకలకు తమ్మినేని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కర్ణాటక కృష్ణయ్య స్థూపం వద్ద చిత్రపటానికి పూల మాలలు వేసి తమ్మినేని ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి దండు సురేష్ అధ్యక్షతన జరిగిన సభలో తమ్మినేని మాట్లాడుతూ కర్నాటి కృష్ణయ్య కమ్యూనిస్టు పార్టీ ఎర్రజెండా పట్ల అత్యంత విశ్వాసం, అంకితభావంతో పనిచేసేవారని, వ్యక్తిత్వపరంగా ఆయన మృదు స్వభావం కలిగి ప్రతి ఒక్కరితో సౌమ్యంగా మాట్లాడే వారన్నారు. కమ్యూనిస్టు పార్టీలతో భిన్నాభిప్రాయాలు ఉన్న ఏనాడు కక్షపూరితంగా వ్యవహరించని నిబద్ధత కలిగిన ఉత్తమ కమ్యూనిస్టు నేత అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఇరాన్ పై అమెరికా సామ్రాజ్యవాదులు చేస్తున్న దాడుల ప్రభావంతో ప్రజలపై నిత్యవసర ధరల భారం పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అమెరికా సామరాజవాదులనుసరిస్తున్న విధానాలపై ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతుందని కమ్యూనిస్టు పార్టీల వైపు ప్రజలు అనుసరిస్తూ ఉద్యమాలలో పాల్గొంటున్నారన్నారు. దేశంలో కమ్యూనిస్టు ఎజెండా లేకుంటే దేశానికి భవిష్యత్తు లేదని ప్రస్తుత పాలకులు అనివార్యంగా గుర్తించాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. దేశవ్యాప్తంగా కమ్యూనిస్టులు బలహీనపడిన మాట వాస్తవమని, అలా అని కొంతమంది కమ్యూనిస్టు వ్యతిరేకులు కమ్యూనిస్టు పార్టీకి భవిష్యత్తు లేదని చెప్పడం సరైనది కాదని, కమ్యూనిస్టు ఎజెండా లేకుంటే దేశానికే భవిష్యత్తు లేదని ఆయన స్పష్టం చేశారు. కమ్యూనిస్టు పార్టీలు కోరుకునేది బూర్జువా పార్టీల మాదిరిగా వ్యవస్థను యధాతథంగా ఉంచడం కాదని, వ్యవస్థలో మార్పులు రావాలని, పేదలు, నిరుద్యోగులు, మహిళలు, కార్మికులు, కూలీలు ప్రతి ఒక్కరి బ్రతుకులు మారాలని ఉద్యోగం, విద్య, వైద్యం ఉద్యోగం, నీళ్లు, నిధులు, ప్రతి ఒక్కరికి దక్కాలని, వారి సమస్యలకు శాశ్వత పరిష్కారం కావాలని కోరుకుంటుందన్నారు. ఎన్నికల వ్యవస్థను డబ్బు, మద్యం, రిగ్గింగ్, ఎమ్మెల్యేల కొనుగోలు, చివరకు పేదల ఓట్లు తొలగింపు ఒంటి అంశాలతో తీవ్ర ప్రభావం చూపించాయన్నారు. ఫలితంగా ప్రజల జీవితాలు మారకపోగా రౌడీలు, గుండాలు, పారిశ్రామికవేత్తలు చట్టసభలలోకి అడుగుపెట్టి ప్రజా సంపదను కొల్లగొడుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో ప్రత్యామ్నాయ రాజకీయ వ్యవస్థ రావాలని అన్నారు. కమ్యూనిస్టు పార్టీలు బలహీనపడినా వారి అజెండా బలహీనపడలేదన్నారు. గతంలో ఢిల్లీ కేంద్రంగా ఏడాది పాటు జరిగిన రైతు ఉద్యమంలో 750 మంది తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించి రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలను తిప్పి కొట్టి విజయం సాధించారన్నారు. ఈ పోరాటంలో కమ్యూనిస్టు పార్టీలు, సంఘాలు ప్రగతిశీల, క్రియాశీలక పాత్ర పోషించాయన్నారు. ఢిల్లీలో జెన్జీ ఉద్యమంలో భాగంగా ప్రశ్నాపత్రాల లీకేజీ, విద్యా వ్యవస్థలో మార్పులు, హక్కుల సాధనకై జంతర్ మంతర్ ను రణభూమిగా మార్చిన తర్వాత విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయక తప్పలేదన్నారు. ఈ విషయాలపై కమ్యూనిస్టు పార్టీలు మొదటి నుండి చెబుతున్న ఎవరికి అర్థం కాలేదని, సమస్య తీవ్రత పెరగడం ద్వారానే కమ్యూనిస్టు పార్టీ చెప్పిన విధంగా ఉద్యమ బాట పట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రస్తుతం ఎన్నికల వ్యవస్థలో మార్పులు, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, ఓట్ల తొలగింపు తదితర సమస్యలపై దేశవ్యాప్తంగా ఉద్యమాలు ఊపొందుకున్నాయని కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఎన్నికల వ్యవస్థను తన చెప్పు చేతుల్లో ఉంచుకొని అక్రమంగా ఓట్ల తొలగింపు ప్రభుత్వాల ఏర్పాటు వంటి విధానాలపై ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేస్తూ ఎన్నికల కమిషనర్ రాజీనామా చేయాలంటూ డిమాండ్ చేస్తున్నారన్నారు. మొదటి నుండి కమ్యూనిస్టు పార్టీలు చెప్పిన విధంగానే కమ్యూనిస్టుల ఎజెండానే నేడు ప్రతి ఒక్కరు అనుసరిస్తున్నారన్నారు. దేశవ్యాప్తంగా ఉద్యోగులు, నిరుద్యోగులు, యువత, మహిళలు, కూలీలు, కార్మికులు ప్రతి ఒక్కరు నుండి బిజెపి పాలన పట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతుందన్నారు. బిజెపి అనుసరిస్తున్న అసమర్ధ విధానాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేసి చైతన్యవంతం చేయాలని తద్వారా వామపక్ష ఐక్య ఉద్యమాల ద్వారా పాలకుల కుట్రలను తిప్పి కొట్టాలన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను సమస్యల నుండి దృష్టి మరల్చే విధంగా డైవర్షన్ పాలిటిక్స్ పేరుతో పబ్బం గడుపుతున్నారన్నారు. కమ్యూనిస్టులు కోరుకున్నట్లు పోరాటాల కాలానికి మార్గం సుగమం కాబోతుందని, మన పెద్దలు కోరుకున్నట్లు ఉద్యమాల కాలానికి ప్రాధాన్యత పెరుగుతుందని ఎర్రకోటపై ఎర్రని జెండా ఎగరేసే రోజులు రాబోతున్నాయని ఆయన ఆశాభవం వ్యక్తం చేశారు.ఆ దిశగా రాబోయే రోజులలో సోదర వామపక్ష పార్టీలతో ఐక్య ఉద్యమాలను నిర్మించి పాలకుల ప్రజా వ్యతిరేక అసమర్ధ విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నేత కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, నాయకులు మహమ్మద్ మౌలానా, భాగం హేమంతరావు, జమ్ముల జితేందర్రెడ్డి, కర్నాటి భాను ప్రసాద్, సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, జిల్లా కార్యదర్శి బచ్చలకూరి పుల్లయ్య, సిపిఐ(ఎం) జిల్లా నాయకులు గొడవర్తి నాగేశ్వరరావు, సిపిఐ, సిపిఎం మండల కార్యదర్శులు మారిశెట్టి వెంకటేశ్వరరావు, కె.వి.రామిరెడ్డి సిపిఐ(ఎం) నాయకులు ఏటుకూరి రామారావు, రచ్చ నరసింహారావు, భూక్య కృష్ణ, దుగ్గి వెంకటేశ్వర్లు, బెల్లం లక్ష్మి, మారుతి కొండలరావు, ఎడ్ల తిరుపతిరావు, ఇంటూరి అశోక్, మందడపు మురళీకృష్ణ, దేగల వెంకటేశ్వరరావు, బొడ్డు మధు, సిరికొండ నాగేశ్వరరావు, కె.వి చారి, మందడి కోదండ రామారావు, పొన్నం శివరాజు, సిపిఐ నాయకులు కనకబండి సీతారాములు, మల్లె పోయిన ఉపేందర్, పాల్తీయ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కమిటీ మెంబర్ గా జంగిలి నాగరాజు



**మునుగోడు క్రైమ్ మిర్రర్:** మునుగోడు మండలములోని, గుండ్లోరిగూడెం గ్రామానికి చెందిన జంగిలి నాగరాజు (ఎస్సీ) ను జిల్లా ఎస్సీ ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ గా నియమితులయ్యారు. జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ నియామక పత్రం అందజేశారు. తన నియామకానికి సహకరించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మరియు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే తనను నమ్మి ఈ గురుతర బాధ్యతలు అప్పగించినందుకు ఆయన పేరు నిలబడేలా బాధ్యతలు నిర్వర్తిస్తమన్నారు.




# సద్దుల బతుకమ్మ వేళ మహిళలకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ కానుక

### కడ్తాలలో మహిళలకు చీరల పంపిణీ

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (కడ్తాల్):** సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకుని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం కడ్తాల్ మండల కేంద్రంలో మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా డీసీసీబీ డైరెక్టర్, ఆమనగల్లు సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, కడ్తాల్ మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కంబాలపల్లి పరమేష్ కలిసి మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సందర్భంగా పేద మహిళలకు చీరలు అందజేయడం ఆనందంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ గుప్తా ఆధ్వర్యంలో ప్రతి ఏటా బతుకమ్మ పండుగకు మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పేదలకు అండగా నిలవడం, సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి తోడ్పాటునందించడం తమ లక్ష్యమన్నారు. చీరలు అందుకున్న మహిళలు సంతోషం వ్యక్తం చేస్తూ ట్రస్ట్ సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు అమృతం పాండు, రాష్ట్ర యూత్ సెక్రటరీ హెచ్ఆర్ మహేష్, నాయకులు లాయక్ అలీ, జగదీష్, కంబాలపల్లి అంజి, దాసు, శ్రీకాంత్, సురేష్, వెంకటేష్, ముబీన్, ఆదివాసీ సంఘం అధ్యక్షుడు శ్రీశైలం, సోషల్ మీడియా కన్వీనర్ సాయి, కిరణ్, ఒగ్గు మహేష్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, స్థానిక నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# దుర్గామాత ఆశీస్సులతో జూలపల్లి సుభిక్షంగా ఉండాలి

### కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్న సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (తలకొండపల్లి):** తలకొండపల్లి మండలం జూలపల్లి గ్రామంలో శనివారం దుర్గామాతకు ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్ తన కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, జూలపల్లి గ్రామం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ప్రార్థించారు. గ్రామంలో ఐకమత్యం, సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షిస్తూ అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. దుర్గామాత పూజా కార్యక్రమంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని కుటుంబాల శ్రేయస్సు కోసం ప్రార్థించారు. అమ్మవారి కృపతో గ్రామం సుభిక్షంగా ఉండాలని గ్రామస్థులు ఆకాంక్షించారు.



# నాగర్‌కర్నూల్‌లో నూతన ఆర్టీఏ కార్యాలయంలో సేవలు ప్రారంభం

- కొల్లాపూర్ చౌరస్తా వద్ద కలెక్టరేట్ సమీపంలో అందుబాటులోకి రవాణా శాఖ సేవలు
- ప్రజలు, వాహనదారులు నూతన కార్యాలయ సేవలను సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా రవాణా అధికారి ఇమ్రాన్ అహ్మద్






**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (నాగర్‌కర్నూల్):** జిల్లా ప్రజలకు రవాణా శాఖ సేవలను మరింత చేరువ చేసేందుకు నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని కొల్లాపూర్ చౌరస్తా వద్ద కలెక్టరేట్ సమీపంలో నూతనంగా నిర్మించిన జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో ఆర్టీఏ సేవలు ప్రారంభమయ్యాయి. ఇటీవల రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించిన ఈ కార్యాలయంలో శుక్రవారం నుంచి సేవలు అందుబాటులోకి వచ్చినట్లు జిల్లా రవాణా అధికారి ఇమ్రాన్ అహ్మద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రజలకు మెరుగైన రవాణా సేవలు అందించడంతోపాటు, వాహనదారులకు అవసరమైన సౌకర్యాలను కల్పించాలనే లక్ష్యంతో నూతన కార్యాలయంలో సేవలు ప్రారంభించినట్లు ఆయన పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రధాన ప్రాంతమైన కొల్లాపూర్ చౌరస్తా వద్ద, కలెక్టరేట్ సమీపంలో కార్యాలయం ఏర్పాటు చేయడంతో జిల్లా నలుమూలల నుంచి వచ్చే ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు. రవాణా శాఖకు సంబంధించిన డ్రైవింగ్ లైసెన్సులు, వాహనాల రిజిస్ట్రేషన్లు, ఇతర సంబంధిత పనుల కోసం ప్రజలు నూతన కార్యాలయాన్ని సంప్రదించవచ్చని సూచించారు. అవసరమైన పత్రాలతో కార్యాలయానికి వచ్చి తమ పనులను సులభంగా పూర్తి చేసుకోవాలని కోరారు. నూతన కార్యాలయంలో ఆర్టీఏ సేవలు అందుబాటులోకి రావడంతో జిల్లా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందనున్నాయని ఇమ్రాన్ అహ్మద్ తెలిపారు. ప్రజలు, వాహనదారులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకొని రవాణా శాఖకు సంబంధించిన తమ పనులను సకాలంలో పూర్తి చేసుకోవాలని ఆయన కోరారు.

# అమీన్‌పూర్‌లో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు

- కాటా రాజు సునీత ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు
- ఉత్తమ బతుకమ్మలకు అవార్డుల ప్రదానం
- జబర్దస్త్ కళాకారుల వినోదం.. ఉషారాణి పాటలతో హోరెత్తిన సంబరాలు
- ముఖ్య అతిథులుగా గూడెం యాదమ్మ, సింధు ఆదర్శ్ రెడ్డి








**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 17:** అమీన్‌పూర్ డివిజన్‌లో బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు కాటా రాజు సునీత ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలు మహిళల ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో సందడిగా సాగాయి. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పాటలు పాడుతూ ఉత్సాహంగా పండుగను జరుపుకున్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సతీమణి గూడెం యాదమ్మ, భారతీనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి హాజరై మహిళలతో కలిసి బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. తంగేడు, గునుగు, బంతి, చామంతి తదితర పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. బతుకమ్మలను అందంగా పేర్చిన మహిళలకు ఉత్తమ బతుకమ్మ అవార్డులను అందజేసి ప్రోత్సహించారు. జబర్దస్త్ కళాకారులు రచ్చ రవి, వినోద్ లు తమ హాస్య ప్రదర్శనలతో ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించారు. సింగర్ ఉషారాణి ఆలపించిన పాటలు మహిళలను ఉర్రూతలూగించాయి. కాజీపల్లి కళాకారుల బృందం ప్రదర్శనలు వేడుకలకు మరింత కళను తీసుకొచ్చాయి. ఆటపాటలు, వినోద కార్యక్రమాలతో అమీన్‌పూర్ ప్రాంతం పండుగ శోభను సంతరించుకుంది. ఈ సందర్భంగా కాటా రాజు సునీత మాట్లాడుతూ.. బతుకమ్మ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. ప్రకృతిలో లభించే పూలను పూజిస్తూ పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యతను చాటిచెప్పే ఈ పండుగ సంప్రదాయాలను భావితరాలకు అందించాలని అన్నారు. గూడెం యాదమ్మ, సింధు ఆదర్శ్ రెడ్డి లు మాట్లాడుతూ.. బతుకమ్మ వేడుకలు మహిళల్లో ఐక్యత, ఆత్మీయతను పెంపొందిస్తాయని తెలిపారు. తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటిచెప్పే పండుగల్లో బతుకమ్మకు విశిష్ట స్థానం ఉందన్నారు. సంప్రదాయాలను కాపాడుకుంటూ అందరూ ఐకమత్యంతో పండుగలను జరుపుకోవాలని నాయకులు ఆకాంక్షించారు.

# తెలంగాణ రైతు సంఘం జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

**స్థానిక సమస్యలపై పోరాటాలను ఉధృతం చేయాలి**

**సిపిఐ(ఎం) కేంద్ర కమిటీ నాయకులు తమ్మినేని వీరభద్రం**

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** నవంబర్ 15, 16, 17, 18 తేదీలలో నల్లగొండ పట్టణంలో జరిగే అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ(ఎం) కేంద్ర కమిటీ నాయకులు తమ్మినేని వీరభద్రం పిలుపునిచ్చారు. శనివారం స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవనంలో పార్టీ ముఖ్య కార్యకర్తలకు వివిధ సమస్యలపై ఆయన దిశా నిర్దేశం చేశారు. తొలుత స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పార్టీ నాయకులు, కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై కార్యకర్తలు నిత్యం అధ్యయనం చేయాలని తద్వారా సమస్యల పరిష్కారానికి ప్రజలను ఉద్యమ బాట పట్టించాలన్నారు. స్థానిక ప్రభుత్వాసుపత్రిలో నెలకొన్న సమస్యలపై పార్టీ కార్యకర్తలతో చర్చించి ఉద్యమ కార్యాచరణ రూపొందించాలన్నారు. పాలేరు నియోజకవర్గంలో రైతులకు అవసరమైన 24 గంటల విద్యుత్ సరఫరాకు బదులుగా కేవలం 12 గంటలు మాత్రమే ఇస్తున్నారని పక్కనే ఉన్న మధిర నియోజకవర్గంలో 24 గంటల కరెంటు నిరంతరాయంగా అందిస్తున్నారని కార్యకర్తలు చెప్పిన విషయంపై ఆయన తీవ్రంగా స్పందించారు. స్థానిక మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రైతుల సమస్యలపై స్పందించకపోవడం దారుణమన్నారు. ఈ విషయంపై స్థానిక మంత్రి అందుబాటులో ఉన్నాడా లేదా అనే విషయంపై పత్రికల ద్వారా సమాచారం అందించాలన్నారు. ఎల్ నినో ప్రభావంతో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడి సాగునీటి ఎద్దడితో ఇబ్బందులు పడుతున్న రైతులకు 24 గంటల విద్యుత్తు అందించకపోవడంపై పార్టీ కార్యకర్తలు, నాయకులు రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనకు పూనుకోవాలన్నారు. స్థానిక ఎమ్మెల్యే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్చార్జి తుంబూరి దయాకర్ రెడ్డి ప్రజలకు అందించాల్సిన ప్రభుత్వ సంక్షేమ పథకాలలో అధికారుల ప్రమేయం లేకుండా అంతా తానే జోక్యం చేసుకుంటూ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు మాత్రమే పథకాలను అందిస్తూ నిజమైన నిరుపేద లబ్ధిదారులకు తీరని అన్యాయం చేస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని పార్టీ కార్యకర్తలు తమ్మినేని దృష్టికి తీసుకొచ్చారు. తద్వారా సంక్షేమ పథకాల అమలులో అర్హులైన లబ్ధిదారులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు. పాలేరు పాత కాలువ నీటిని ఇటీవల విడుదల చేసిన అవి చివరి ఆయకట్టు వరకు సరఫరా లేక రైతులు సాగు చేసిన వందలాది ఎకరాలలో వరి పంట నిలువునా ఎండిపోతున్నాయని ఆచర్లగూడెం గ్రామానికి చెందిన రైతు పార్టీ



కార్యకర్త అమరబోయిన బిక్షం తమ్మినేనికి విన్నవించారు. పాలేరు పాతకాలవకు సరిపడా నీటిని అందించి ఆయకట్టు చివరి భూములలో రైతులు సాగుచేసిన వరి ఎండిపోకుండా కాపాడాలని కోరారు. స్థానికంగా రైతులు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉన్నతాధికారులతో తాను కూడా మాట్లాడతానని స్థానికంగా పార్టీ కార్యకర్తలు నాయకులు రైతులు ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలకు ఆందోళనకు పోనుకోవాలని పిలుపునిచ్చారు. నవంబర్ 15న నల్లగొండలో జరిగే తెలంగాణ రైతు సంఘం జాతీయ మహాసభలకు పాలేరు నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున రైతులను సమీకరించాలని మహాసభల జయప్రదం కోసం గ్రామాలలో విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఈ మహాసభలకు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుండి సంఘం జాతీయ నాయకులతో పాటు 2000 మంది వ్యవసాయంలో అనుభవం కలిగిన నిపుణులైన రైతు సోదరులు హాజరవుతున్నారన్నారు. మహాసభలలో దేశవ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై చర్చించి భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణను రూపొందించడం జరుగుతుందన్నారు. అత్యంత ప్రాధాన్యత కలిగిన ఈ మహాసభలలో రైతులు, కూలీలు, కార్మికులు, మహిళలు, యువత అధిక సంఖ్యలో పాల్గొనేలా విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు గొడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కేవీ రామిరెడ్డి, నాయకులు ఏటుకూరి రామారావు, రావెళ్ళ సుదర్శన్ రావు, రచ్చ నరసింహారావు, భుక్య కృష్ణ, దుగ్గి వెంకటేశ్వర్లు, కోదూరు వెంకటాచారి, బెల్లం లక్ష్మి, మారుతి కొండలరావు, దండా సూర్యనారాయణ, మందడపు మురళీకృష్ణ, ఎద్ల తిరుపతిరావు, దేగల వెంకటేశ్వరరావు, బలుసు ప్రమీల, బొడ్డు మధు, మోటాపురం, అనాసాగరం సర్పంచులు ఏలూరి రామారావు, బొడ్డు రాంబాబు, మందడి కోదండ రామారావు, పొన్నం శివరాజు, గుగులోతు వీరు నాయక్, కె.వి చారి, వల్లూరుపల్లి లక్ష్మీనారాయణ, సిరికొండ నాగేశ్వరరావు, అమరబోయిన బిక్షం, తెల్లమేకల శేషుబాబు, సామల మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ నినో ముప్పును ఎదుర్కొనేందుకు గ్రామస్థాయిలో కార్యాచరణ

**తాగునీటి ఎద్దడి నివారణ, రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహనకు ప్రత్యేక గ్రామసభ**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (తలకొండపల్లి):** ఎల్ నినో ప్రభావంతో భవిష్యత్తులో వర్షాభావ పరిస్థితులు ఏర్పడినా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తలకొండపల్లి మండలం లింగరావుపల్లి సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి సూచించారు. శనివారం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఆయన అధ్యక్షతన ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామంలో తాగునీటి కొరత తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలు, వ్యవసాయానికి నీటిని పొదుపుగా వినియోగించుకోవడం, రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కల్పించడం వంటి అంశాలపై చర్చించారు. వ్యవసాయానికి, తాగునీటి సరఫరాకు అవసరమైన విద్యుత్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు. ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు ఉపాధి కల్పించడంతోపాటు, నీటి సంరక్షణకు దోహదపడే పనులను గుర్తించి చేపట్టాలని సమావేశంలో చర్చించారు. వర్షాభావ పరిస్థితులు ఎదురైనా గ్రామంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ఇప్పటి నుంచే కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. నీటి సంరక్షణ, గ్రామాభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ప్రతి



ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని, రైతులు నీటిని పొదుపుగా వినియోగించుకుంటూ గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బాత్కూరి వెంకటరెడ్డి, ఎంపీఓ లక్పతి నాయక్, పంచాయతీ కార్యదర్శి మహేష్, మాజీ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# గోపిరెడ్డి నగర్‌లో ఘనంగా ఏడో రోజు బతుకమ్మ సంబురాలు

**'మా ఇంటి ఇలవేల్పు గౌరమ్మ రావమ్మా' అంటూ ఆటపాటలతో సందడి చేసిన మహిళలు**

**కోదాడ, అక్టోబర్ 17 (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి, సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబురాలు కోదాడ పట్టణంలోని గోపిరెడ్డి నగర్‌లో ఘనంగా నిర్వహించారు. గోపిరెడ్డి నగర్ బతుకమ్మ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఏడో రోజు బతుకమ్మ వేడుకలను మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు ప్రారంభించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహిస్తూ ఆటపాటలతో సందడి చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు, మహిళా మండలి అధ్యక్షురాలు నూనె సులోచన మాట్లాడుతూ.. ప్రకృతిలో సహజంగా లభించే వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి గౌరమ్మను పూజించడం తెలంగాణ సంస్కృతిలో ప్రత్యేకమైన సంప్రదాయమని పేర్కొన్నారు. తొమ్మిది రోజులపాటు జరిగే బతుకమ్మ వేడుకలు ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలవడమే కాకుండా కుటుంబాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియడానికి, మహిళల్లో ఐక్యతాభావం పెంపొందడానికి దోహదపడతాయని వారు పేర్కొన్నారు. తెలంగాణ ప్రత్యేకతను చాటిచెప్పే ఇలాంటి పండుగలను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యతని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తుమ్మల నాగేంద్రమ్మ, గంధం బాలేంద్ర పండు, వంగూరు గోపి, కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణారావు, ఎర్నేని నిర్మల, మేదర లలిత తదితరులు పాల్గొన్నారు.

# భావితరాలకు సంస్కృతి, సంప్రదాయాలను అందించడంలో పండుగలదే కీలక పాత్ర

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 17:** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో పండుగలు కీలక పాత్ర పోషిస్తాయని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ప్రతి ఒక్కరూ సంప్రదాయబద్ధంగా, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. సంగారెడ్డి కలెక్టరేట్ ప్రాంగణంలో శనివారం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, పట్టణాభివృద్ధి సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో కలెక్టర్ ప్రతీక్ జైన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రకృతిని ఆరాధిస్తూ పూలకు ప్రత్యేక స్థానం కల్పించే బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి వైభవాన్ని చాటిచెబుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఇటువంటి పండుగలను సామూహికంగా జరుపుకోవడం ద్వారా మన సంస్కృతి, సంప్రదాయాలు భావితరాలకు చేరుతాయని అన్నారు. వివిధ శాఖలకు చెందిన మహిళా అధికారులు, ఉద్యోగులు రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి సంప్రదాయ పాటలు పాడుతూ ఆటపాటలతో సందడి చేశారు. బతుకమ్మలతో కలెక్టరేట్ ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. ఈ వేడుకల్లో వివిధ శాఖల మహిళా అధికారులు, ఉద్యోగులతో పాటు సమీప కాలనీలకు చెందిన మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

